క్లుప్తంగా

దోసపాడు దళితులకు న్యాయం చేయాలి


ఎస్సీ కమిషన్ ఆఫీస్ డీడీకి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ఏలూరు (టూటౌన్) : దెందులూరు మండలం దోసపాడు దళితపేదలపై పోలీసులు వేధింపులు ఆపాలని, అసైన్మెంట్ భూములు స్వాధీనపరచాలని, వేధిస్తున్న భూస్వాములపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని కోరుతూ ఎస్సీ కమిషన్ చైర్మన్ జోక్యం చేసుకోవాలని కోరుతూ ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం, కేవీపీఎస్ బృందం శుక్రవారం విజయవాడలోని ఎస్సీ కమిషన్ ఆఫీస్ డీడీకి వినతిపత్రం అందించారు. ఎన్నో సంవత్సరాలుగా దోసపాడు దళితులు తమ భూములను తమకు అప్పగించాలంటూ పోరాటం చేస్తున్నారని తెలిపారు. భూములు కోల్పోయిన దళితులపై పోలీసులు తీవ్ర వేధింపులకు పాల్పడుతున్నారని, ఆరు అక్రమ కేసులు బనాయించి, భూస్వాములను వదిలేశారని పేర్కొన్నారు. దోసపాడు పేదలకు న్యాయం చేయాలని ఎస్సీ కమిషన్ చైర్మన్‌ను కోరారు. వీరిలో కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.రవి, స్థానిక దళిత నాయకులు ఉన్నారు.

సేవలను విస్తృతం చేయాలి


మజ్జిగ పంపిణీ చేస్తున్న డీఈఓ అబ్రహాం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయుల కోసం సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని డీఈఓ ఎస్ అబ్రహాం సూచించారు. డెమోక్రటిక్ పీఆర్‌టీయూ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సెయింట్ గ్జేవియర్ పాఠశాలలో పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకన కేంద్రంలో ఉపాధ్యాయులకు మజ్జిగ పంపిణీ చేశారు. ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ ఎల్ శ్రీకాంత్, డెమోక్రటిక్ పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశ్వర రావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ ఆజాద్, కె.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకుడు అగస్టీన్ మృతి

దెందులూరు: సోమవరప్పాడు సెయింట్ జాన్స్ బీఈడీ కళాశాల అధ్యాపకుడు, ఎంఈఎఫ్ పూర్వపు జిల్లా అధ్యక్షుడు దిరిశిన అగస్టీన్ (55) శుక్రవారం మృతి చెందారు. ఆయనకు భార్య, పిల్లలున్నారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. శుక్రవారం విజయవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆయన మృతి చెందారు. ఆయన మృతికి పలువురు అధ్యాపకులు, విద్యార్థులు సంతాపం తెలిపారు.

జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివి

జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి

ఏలూరు(మెట్రో): స్వాతంత్ర్య సమరయోధులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూజగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ 116వ జయంతి కార్యక్రమం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ జయప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న లావణ్యవేణి మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి ప్రతి పేదవాడూ విద్యావంతుడు కావాలని ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన మహామనిషి జగ్జీవన్ అని కొనియాడారు. జేసీ లావణ్యవేణి, జిల్లా రెవెన్యూ అధికారిణి డి.పుష్ప మణి, జిల్లా సోషల్ వెల్ఫేర్ జేడీ జయప్రకాష్, జ్యోతి ప్రజ్వలన చేసి జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. డీపీఓ తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, డీఆర్‌డీఏ పీడీ ఆర్ విజయరాజు, జిల్లా మైనార్టీస్ అధికారి ఎస్ఎస్ కృపావరం, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎన్ పుష్పలత, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఆర్ నాగరాణి, విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు రాకాడ మణి తదితరులు పాల్గొన్నారు.

● ఏలూరు ఫ్లైఓవర్ వద్ద ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జేఏసీ చైర్మన్ చోడగిరి శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎన్జీవోస్ అసోసియేషన్ నాయకులు దావాల నరేంద్ర, పూడి శ్రీనివాస్, ఎండీ బైగ్, గంగాధర రావు తదితరులు పాల్గొన్నారు.


ఏలూరు(మెట్రో) : కలెక్టరేట్‌లో జగ్జీవన్‌కు నివాళులర్పిస్తున్న జేసీ లావణ్యవేణి


ఏలూరు(మెట్రో) : ఏలూరు ఫ్లై ఓవర్ వద్ద జగ్జీవన్‌కు నివాళర్పిస్తున్న శ్రీనివాస్


ఏలూరు (టూటౌన్) : జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న పాలిమేర హరికృష్ణ



ఏలూరు (టూటౌన్) : జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్ర, పరివర్తన్ బధిరుల పాఠశాల సంయుక్త ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

ఏలూరు (టూటౌన్): బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయనకు నాయకులు శుక్రవారం ఘన నివాళులర్పించారు. జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం, పరివర్తన్ బధిరుల పాఠశాల సంయుక్త ఆధ్వర్యంలో ఏలూరు దొండపాడులోని ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో కోఆర్డినేటర్ డి.శ్రీనివాస్‌రెడ్డి జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

● ఓవర్ బ్రిడ్జి వద్ద ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి నేతల రమేష్ బాబు, బీఎస్పీ ఎంపీ అభ్యర్థి ప్రొఫెసర్ ఎన్ఏడి పాల్, జిల్లా అధ్యక్షుడు సిర్రా భరత్‌లు మాట్లాడారు. ఉపప్రధానిగా జగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. బీఎస్పీ చింతలపూడి అభ్యర్థి ఎల్‌వీ చైతన్య, ఏలూరు అభ్యర్థి అందుగుల రతన్ కాంత్, కైకలూరు అభ్యర్థి బుంగా యేసు, భూపతి అప్పారావు, కర్రే అంబేద్కర్, కొత్తల పూర్ణ మల్లికార్జున్, కర్రే ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

● తంగెళ్లమూడి కబాడి గూడెం కాలనీ నందు ఎస్సీ,ఎస్టీ బహుజన రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ అధ్యక్షులు ఎం.అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. మానవత అధ్యక్షుడు మేతర అజయ్‌బాబు, తిరువీధుల శ్రీను, యనమల వెంకటేశ్వరరావు, అన్నవరపు వెంకటేశ్వరరావు, దారా సునీత, అద్దేపల్లి నాగమణి తదితరులు మాట్లాడారు.

● జగ్జీవన్‌రామ్‌కు భారతరత్న ప్రకటించాలని దళిత సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జిజ్జువరపు రవిప్రకాష్ కోరారు. 9వ డివిజన్‌లోని జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిజ్జువరపు విజయ ప్రకాష్, రావూరి నాగేశ్వరరావు, బేతపూడి నారాయణ స్వామి, సాల్మను, పాస్టర్ భానుప్రకాష్, జాన్‌రాజు పాల్గొన్నారు.

● దళితుల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్ దేశం గర్వించతగ్గ గొప్ప నాయకుడని జాతీయ ఎస్సీ నాయకులు పాలిమేర హరికృష్ణ అన్నారు. గన్‌బజార్‌లోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు.

దోమల నివారణతో వ్యాధులు దూరం


సత్రంపాడులో దోమల నివారణపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఏలూరు రూరల్ : డెంగీ, మలేరియా, చికున్ గున్యా, మెదడువాపు తదితర వ్యాధులను అరికట్టాలంటే దోమలను నివారించాలని అసిస్టెంట్ మలేరియా అధికారి జె.గోవిందరావు అన్నారు. శుక్రవారం సత్రంపాడు ఎంఆర్‌సీ కాలనీలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ వేసవి కాలంలో దోమల ప్రభావం పెరిగితే విషజ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. ఇళ్లు, భవనాల పరిసరాల్లో నీటి నిల్వ ఉండే డ్రమ్ములు, నూతులు, టైర్లు, పగిలిపోయిన వస్తువులు, కొట్టిన కొబ్బరి బొండాలు, సంపులు, రుబ్బురోళ్ల ప్రాంతాల్లో దోమలు ఉధృతి ఎక్కువగా ఉంటుందని తెలిపారు. నీరు నిల్వ లేకుండా ప్రజలు చర్యలు తీసుకుని, పరిశుభ్రత పాటిస్తే దోమల వ్యాప్తికి అడ్డుకట్ట పడుతుందని అన్నారు. రాత్రి వేళ దోమ తెరలు, మస్కిటో కాయిల్స్ వాడడం వల్ల దోమ కాటు నుంచి రక్షించుకోవచ్చని సూచించారు. వేసవి కాలంలో ఎండలో తిరగకుండా, ద్రవ పదార్థాలు సేవించాలన్నారు. వడదెబ్బకు గురైన వ్యక్తులు వైద్యుడిని సంప్రదించి, విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. అనంతరం కాలనీలో ర్యాలీ నిర్వహించి దోమల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈఓ పార్వతి, హెల్త్ సూపర్‌వైజర్లు జి.శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ ఎం శ్రీనివాసరావు, రాజేంద్ర ప్రసాద్, నాగదుర్గమ్మ, సుజాత, ప్రమీల, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా నాని ఎన్నికల ప్రచారం


ఏలూరు 47వ డివిజన్‌లో వృద్ధురాలిని ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే నాని


చిన్నారిని ఆప్యాయంగా ఆలింగనం చేసుకుంటున్న ఎమ్మెల్యే నాని

ఏలూరు టౌన్: ఏలూరు ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని ఏలూరులోని 47వ డివిజన్‌లో రెండో రోజు శుక్రవారం తన ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. వారికి అందిన సంక్షేమ లబ్ధిని వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రచారంలో ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్‌బాబు, కోఆప్షన్ సభ్యులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎంఆర్ పెదబాబు, పార్టీ క్లస్టర్-3 పార్టీ అధ్యక్షుడు మంచెం మైబాబు, వైఎస్సార్‌సీపీ నగర మహిళా అధ్యక్షురాలు నున్న స్వాతి శ్రీదేవి, పార్టీ క్లస్టర్-1 మహిళా అధ్యక్షురాలు పిల్లంగోళ్ల శ్రీదేవి, పార్టీ క్లస్టర్-3 మహిళా అధ్యక్షురాలు తుమరాడ స్రవంతి, ఏలూరు నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు పాలిమేర దాసు, బీసీ సెల్ నగర అధ్యక్షులు లక్కోజు రాజగోపాలచారి, కోఆప్షన్ సభ్యులు నీతా జైన్, కార్పొరేటర్లు జిజ్జువరపు విజయనిర్మల, ఇనపనూరి కేదారేశ్వరి, దేవరకొండ శ్రీనివాస్, సన్నీ చైతన్య, జనపరెడ్డి కృష్ణ, పార్టీ నాయకులు మేతర సురేష్, మట్టా రాజు, లీగల్ సెల్ తోట సుధీర్, ప్రత్తిపాటి తంబి, నున్న కిషోర్, బండ్లమూరి సునీల్, బట్టు విజయలక్ష్మి, మున్నీ, మహిళా సమాఖ్య టూటౌన్ అధ్యక్షురాలు అమీనా అన్సారీ, స్థానిక నాయకులు ఈశ్వరరావు, ఏ.ప్రతాప్, అట్టాడ రామకృష్ణ, బుట్టో తదితరులు ఉన్నారు.


ఏలూరు రాణినగర్‌లో ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే నాని

వైఎస్సార్ సీపీ పాలనలోనే సంక్షేమాభివృద్ధి

ద్వారకాతిరుమల: వైఎస్సార్ సీపీ పాలనలోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని హోంశాఖ మంత్రి తానేటి వనిత సోదరుడు జొన్నకూటి విజయ్‌కుమార్, రాజమండ్రి ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్ సతీమణి రాధిక అన్నారు. శుక్రవారం వారు బుట్టాయిగూడెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక ఎస్సీ కాలనీలోని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి, ఘన నివాళులర్పించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందించారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్‌ను సీఎం చేసుకోవాలన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	30	అరటి కాయ (1)	07-10
వంకాయలు (గులాబీ)	20	చిక్కుడు కాయలు	80
వంకాయలు (కాంతులు)	30	చామదుంపలు	54
వంకాయలు (తెలుపు)	34	ములక్కాడలు	05,07
బెండకాయలు	20	కంద	70
పచ్చిమిర్చి	30	బీట్‌రూట్	40
కాకర కాయలు	30	కీరా దోస	34
బీరకాయలు	30	ఫ్రెంచ్‌బీన్స్	84
బీరకాయలు (పందిరి)	40	అల్లం	170
క్యాబేజీ	30	కొత్తిమీర (కట్ట)	20
క్యారెట్	32-40	పాలకూర	10
దొండకాయలు	20	చుక్కకూర	10
బంగాళదుంపలు	30	తోటకూర	10
ఉల్లిపాయలు	26	గోంగూర	08
గోరుచిక్కుడు	28	పుదీనా	05
దోసకాయలు	16	బఠాణీ	--
ఆనబకాయ (1)	15-20	క్యాప్సికమ్	70
పొట్లకాయ(1)	15-20	చిలకడదుంప	32

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	29
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.30	30
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	42
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	29

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	17
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	26
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	19
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	26
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	32
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	12
ఏలూరు -తిరుపతి	16.00	4830	29

వచ్చే ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంపే లక్ష్యం


ఓటింగ్‌పై కళాజాత బృందం ప్రదర్శన

భీమడోలు: వచ్చే ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంపే లక్ష్యంగా శుక్రవారం సాయంత్రం కోడూరుపాడు, దుద్దేపూడి గ్రామాల్లో కళాజాత బృందం కళాకారులు బుర్రకథ ద్వారా అవగాహన కల్పించారు. అన్నిప్రాంతాల్లో ఓటింగ్ శాతాన్ని పెంచి స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు డీపీఓ తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఏలూరు కీర్తన కల్చరల్ సొసైటీ బృందం నాయకులు యడవల్లి కృష్ణ వరప్రసాద్, చిరంజీవిలు స్వీప్ కార్యక్రమం నిర్వహించారు. శక్తివంతమైన ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పడంతో ప్రజలంతా భాగస్వామ్యులు కావాలని, అర్హులంతా ఓటు వేయాలని కోరారు. ఓటర్లంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా పోలింగ్ శాతం పెరుగుతుందని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించి రాజకీయ పార్టీలు, ప్రజలు నడుచుకోవాలని సూచించారు. ఎంసీసీ నిబంధలనల ఫిర్యాదులను సి విజిల్ యాప్ ద్వారా పరిష్కరిస్తారని తెలిపారు. 85ఏళ్లు దాటిన వృద్ధులకు ఇంటినుంచే ఓటువేసే సదుపాయాన్ని ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. మండల స్థాయి అధికారులు, సచివాలయఉద్యోగులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

పెదవేగి : ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని పెదవేగి ఎస్సై వి రాజేంద్రప్రసాద్ అన్నారు. పెదవేగి మండలం న్యాయంపల్లిలో ఎన్నికల నిబంధనలపై గ్రామస్తులకు పెదవేగి ఎస్సై రాజేంద్ర ప్రసాద్ శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా గ్రామంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించ వద్దని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

బీసీల పక్షపాతి సీఎం జగన్

రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్ శ్రీలక్ష్మి

ఏలూరు టౌన్: ఏలూరు జిల్లాలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురుతుందని, ఒక ఎంపీ, ఏడు అసెంబ్లీ స్థానాలను వైఎస్సార్ సీపీ కైవసం చేసుకుంటుందని రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్, ఉండి నియోజకవర్గం పరిశీలకురాలు పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి అన్నారు. ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని విజయాన్ని కాంక్షిస్తూ ఏలూరు వన్‌టౌన్ 7వ డివిజన్‌లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లో ప్రతి ఇంటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పేదల సంక్షేమానికి అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించారు. ఏలూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆళ్ల నాని చేసిన అభివృద్ధిని తెలియజేశారు. ఏలూరు నగరంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యే నానికే దక్కుతుందన్నారు. జిల్లాలోని ప్రజలకు మేలు చేసేందుకు వైద్య కళాశాలతోపాటు, బోధనాసుపత్రి ఏర్పాటుతో అత్యాధునిక వైద్య చికిత్సలు, సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ఫ్యాన్ గుర్తును ఓటర్లకు చూపిస్తూ పేదల పార్టీ వైఎస్సార్ సీపీకి మరోసారి విజయాన్ని అందించాలని కోరారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీల పక్షపాతిగా ఉంటూ రాష్ట్రంలో ఏకంగా 11 ఎంపీ స్థానాలకు బీసీలకే కేటాయించారని, 50కిపైగా ఎమ్మెల్యే సీట్లు ఇవ్వటం ద్వారా బీసీలను రాజకీయంగా అభివృద్ధి చెందేలా ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి కుట్రలు, కుతంత్రాలతో ప్రజలను మరోసారి మభ్యపెట్టేందుకు చేస్తోన్న ప్రయత్నాలను ప్రజలు తిప్పికొడతారని వివరించారు. చంద్రబాబు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేసి ప్రజలకు ఏ మంచి చేశారో చెప్పుకోలేని స్థితిలో ఉన్నారని విమర్శించారు. ప్రజలే దేవుళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల కోసమే పనిచేస్తున్నారని, ఆయనకు మనమంతా అండగా ఉండాలని అన్నారు. ఈ ప్రచారంలో కార్పొరేటర్, పార్టీ క్లస్టర్-1 మహిళా అధ్యక్షురాలు పిల్లంగోళ్ల శ్రీదేవి, పార్టీ నాయకులు ఉక్కుసూరి రమేష్, కొల్లిపర భగవాన్, సైదు కొండ, మేరుగు ప్రేమ్, ప్రభాకర్, భాస్కర్, కోలా లక్ష్మి, మరియమ్మ, మేరుగు కుమారి, దుర్గమ్మ తదితరులు ఉన్నారు.


ఫ్యాన్ గుర్తు ప్రజలకు చూపిస్తున్న పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి


ఏలూరు వన్‌టౌన్ 7వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, శ్రీదేవి

విజయానికి సైనికుల్లా కృషి చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న రామచంద్రరావు

పెదపాడు: రానున్న ఎన్నికల్లో జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ రైతు కమిటీ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు తెలిపారు. పెదపాడు మండలం వసంతవాడలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు పాటుపడాలని పిలుపు నిచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి విశేష కృషి చేసినట్లు తెలిపారు. కార్యకర్తలంతా ఎన్నికల సమరానికి సమాయత్తం కావాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వం అందించిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా ముక్కు సత్యన్నారాయణ అందించిన టీ షర్టులను విడుదల చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, గోగుంట సొసైటీ అధ్యక్షుడు భావరాజు సత్యన్నారాయణ, ఎంపీటీసీ కలపాల ఆదిలక్ష్మి, స్థానిక నాయకులు సంబంగి శ్రావణ్‌కుమార్, చింతల ఆనంద్, ఉపసర్పంచ్ ఫణీంద్ర, తుమ్మల గోపాలకృష్ణ, అయూబ్‌ఖాన్, బత్తుల ఏసురాజు, గంగాడ వెంకట్రావు పాల్గొన్నారు.